# సగం మొగుడు

కప్పగంతుల
మల్లికార్జునరావు



ఉమెన్స్ కాలేజీ గేటు ముందు కారు ఆగింది. సరిగ్గా అప్పుడే సెకండ్ బెల్ మోగింది. శారద కారులో నుంచి దిగింది. కారు వెళ్ళిపోయింది. ఆ వెనుకనే మరో కారువచ్చి ఆగింది.

'హాయ్ శారూ గుడ్‌మార్నింగ్. నా ఉత్తరానికి జవాబు...' కారులో దిగకుండానే ప్రభు అన్నాడు.

ఆమె పట్టించుకోనట్లు వెనక్కి తిరిగి చూడకుండా ఠీవిగా కాలేజీ లోకి వెళ్ళింది.

కాలేజీకి సమయానికి రావటం అయిపోగానే వెళ్ళిపోవటం..

ఆమె ఎవరితో మాట్లాడదు. అందరినీ చిరునవ్వుతోనే పలకరిస్తుంది. ఆ నవ్వుకు అందర్నీ వశపర్చుకునే శక్తి వుంది. కానీ ఆమె గంభీరతను గౌరవిస్తారంతా. అందుకే రోడ్‌సైడ్ రోమియోలు సైతం ఆమెను అప్రోచ్ కావడానికి భయపడ్తారు.

## మిల్కాసింగ్ రిలాక్సింగ్

ప్రపంచ అథ్లెటిక్ పోటీ చరిత్రలో భారతదేశ విజయకేతనాన్ని ఎగురవేసిన చిరస్మరణీయులలో మిల్కాసింగ్ ఒకరు. 1960లో రోమ్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో 400 మీటర్ల పరుగుపందెంలో 45.6 సెకన్లలో అధిగమించి రికార్డు సృష్టించారు. 1931లో పాకిస్తాన్‌లో గోవింద్‌పురిలో జన్మించిన మిల్కాసింగ్ తన 16 ఏళ్ల వయస్సులో పరుగెత్తుకుంటూనే పాకిస్తాన్ నుంచి భారతదేశంలో ప్రవేశించారు. దేశ విభజన సమయంలో జరిగిన కల్లోలంలో మిల్కాసింగ్ కళ్ళెదుటే ఆయన తల్లిదండ్రులు వూచకోతకు గురికావడమే ఆ 'పరుగు'కు కారణమైంది. ఆనాటి పరుగునే తన వృత్తిగా మార్చుకుని మేటి అథ్లెట్‌గా పేరొందారు. తొలి రోజులలో తనకు ఇంగ్లీష్ భాష సరిగా రాకపోవడం వలన ఎదుర్కొన్న వింత అనుభవాన్ని ఆయనే జోక్‌గా తరచుగా చెబుతుంటారు. 1960లో ఒలింపిక్స్‌లో పరుగుపందెం పూర్తయ్యాక ఒగరుస్తూ నేలపై పదుకుండి పోయారు మిల్కాసింగ్. పరుగెత్తుకొచ్చిన ఓ మహిళా జర్నలిస్టు ఆయనతో తొలి ఇంటర్వ్యూ చేయాలని యత్నించింది. ఆమె యాస అర్థంకాక, భాష సరిగా తెలీక అన్నిటికీ తలవూపుతూ ఆయాసాన్ని ప్రదర్శించాడు మిల్కాసింగ్. చివరకు విసుగెత్తిన ఆమె 'మిస్టర్, ఆర్ యు రిలాక్సింగ్' అని ప్రశ్నించింది. ఏమర్థమయిందో ఏమోగానీ చప్పన లేచికూర్చున్న మిల్కాసింగ్ 'నో అయాం మిల్కాసింగ్' అని బదులిచ్చాడు. ఆయన భాషా చతురతకు ఆ జర్నలిస్ట్ పరుగు ప్రారంభించి (వుంటుం) ది.

–రవికుమార్ పి.వి.

అయితే కొన్ని మాసాల క్రితం ప్రభు దృష్టి శారద పైన పడింది.

ప్రభుకు ఫ్రెండ్స్‌కు మేపి ఉబ్బగొట్టించుకోటం, అమ్మాయిలను టీజ్‌చేసి ఆనందించటం హాబీలు. అమ్మాయిల విషయంలో ఆ గీత దాటడతను.

ఎందుకంటే ప్రభుకు తనేమిటో తనకీ తెలుసు. సంస్కర్తననో, విప్లవ వాదిననో ఫోజులు కొట్టాడు. తను ఎవరిని పడ్తే వారిని పెళ్ళి చేసుకునే అవకాశం లేదు. తండ్రి ఆస్తికే కాదు ఆయన హోదా అంతస్తులక్కూడా తాను వారసుడినని తెలుసు.

అయితే శారద ధనవంతురాలు. అందగత్తె. తెలివి గలది. కనుక తనకు సమఉజ్జీ.

అతనామెను ఆకర్షించడానికి ప్రయత్నించాడు. శారద అతనివైపు కన్నెత్తి చూడలేదు. కోపాన్ని నిగ్రహించుకుని ప్రేమలేఖ రాసేడు. అందులో పెళ్ళి చేసుకుంటానంటూ తన వివరాలన్నీ రాసేడు.

అయినా శారద నుంచి నో రి ఏక్షన్

ఈసారి మరింత కోపంవచ్చి అల్టిమేటం ఇస్తున్నట్టు ఘాటుగా ఉత్తరం రాసేడు. అందులో డేట్ ఫిక్స్ చేసి ఆ లోపల ఆమె సమాధానం ఇవ్వాలని, లేకపోతే తనేం చేస్తాడో తనకే తెలియదని రాసేడు.

ఆ గడువు ఈవేళతో అయిపోతుంది

అయినా శారద నుంచి నో రెస్పాన్స్

ఎందుకంత టెక్కు? ఏమిటంత గర్వం

ఆమెపైన ఇంతవరకు గల ప్రేమ క్షణంలో ద్వేషంగా మారింది

* * * *

ప్రభు మిత్రబృందంలో వారంతా జుట్టు పట్టుకుని కూర్చున్నారు.

ఆలోచించండి బాగా ఆలోచించి మంచి ప్లేన్ చెప్పండి. శారద జీవితమంతా ఏడ్చేలా చెయ్యాలి మనం. అందుకు మార్గం చెప్పిన వాడికి అయిదు వేలు ప్రజెంట్ చేస్తాను.

ప్రభు ఆవేశం పెరుగుతోంది. దాన్ని చూస్తుంటే మిత్రులకి ఏడుపొస్తోంది. ఆలోచనలు మాత్రం రావటం లేదు.

'మంచి ప్లేన్ చెప్పిందాకా మీరీ గదిలో బందీలు. అన్నమే కాదు కాఫీ, టీలు, కూల్‌డ్రింక్స్, సిగరెట్స్ అన్నీ బంద్. మంచినీళ్ళు కూడా దొరకవు. గుర్తుంచుకోండి'

ప్రభు ఆ మాట అనేసరికి ఏడుపుపోయి భయం పట్టుకొంది.

ఆ భయంలో నుంచి అందులో వొకడికి ఆలోచన వచ్చింది. కాపీ ఆలోచన అతనికి ఒక సినిమాలో దృశ్యం వొకటి గుర్తుకొచ్చింది. దాదాపు ఇలాంటి స్థితిలో ఆ సినిమాలో హీరో ఒక పని చేసేడు.

ప్రభుకు దాన్ని వివరించాడతను.

'వెరీ గుడ్ అయిడియా. అలా చేద్దాం' అంతా కోరస్‌గా అన్నారు.

ప్రభు ఆ సినిమాను చూడలేదు. అయినా మిత్రుడి ఆలోచనను అమలు పరుద్దామని నిర్ణయించుకున్నాడు.

* * * *

'నాన్నా నేను నా లక్ష్యాన్ని సాధించబోతున్నాను. ఈ శుభలేఖ చూడండి'

శుభలేఖను చూచి నారాయణ గజగజ వణికిపోయాడు.

'భయపడాల్సిందేమీ లేదు నాన్నా. నా ప్లేన్ సక్సెస్ కాబోతున్నది. ప్రభు నా భర్త కాబోతున్నాడు. నేను కోటీశ్వరుడు కోటేశ్వరరావు కోడల్ని కాబోతున్నాను'.

'చాలా ఆశకు పోతున్నావమ్మా. ఆపదల్ని కొని తెచ్చుకొంటున్నావ్'

ఈ ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ మన శత్రువు నాన్నా. నేను అంతస్తుల్ని, కులాలని, దరిద్రాన్ని హేట్ చేస్తాను. పేదవాళ్ళని పెళ్ళి చేసుకోవడం ధనవంతుల బాధ్యత. వారా బాధ్యతను ఫీల్ కానప్పుడు ఏదోవిధంగా పేద ఆడపిల్లలు ధనవంతుల్ని పెళ్ళి చేసుకోవాలి. అప్పుడు సోషల్ ఈక్వాలిటీ వస్తుంది.

'నా మాట విని ఈ నాటకాన్ని ఆపమ్మా'

'ఎలాగూ ముగింపుకొస్తున్నది కదా నాన్నా! ఇప్పుడు మీరు చేయాల్సింది వొక్కటే. నాకో మంగళసూత్రాన్ని కొని తీసుకురండి. రేపు నేను ఎక్కడికి తీసుకెళ్ళమంటే అక్కడికి కారులో తీసుకెళ్ళండి. నేను నాన్న పాత్రలోకి రమ్మన్నదాకా మీరిప్పుడు పోషిస్తున్న పాత్రలోనే వుండండి'.

మర్నాడు కాలేజీలో ఎవరి చేతిలో చూచినా శుభలేఖలే.

చాలా మంది శారద పట్ల సానుభూతి ప్రకటించారు.

'ప్రభు మరీ ఇంతకి తెగిస్తాడని అనుకోలేదు శారదా. నీ అంగీకారం లేకుండా నిన్ను పెళ్ళి చేసుకుంటున్నట్టు శుభలేఖలు కొట్టిస్తాడా? ఇక నీకసలు పెళ్ళవుతుందా?'

'అవుతుంది. యిదిగో నా పెళ్ళి శుభలేఖ'

క్లాస్‌కు వెళ్ళి ప్రతి వొక్కరికి శుభలేఖ ఇచ్చింది. ప్రిన్సిపాల్‌కి, స్టాఫ్ మెంబర్స్‌కి, ప్యూన్స్‌కి అందరికీ పంచింది. కిళ్ళీ బంకుల్లో, హోటళ్ళలో కూడా ఇచ్చింది.

కాలేజీ అయిపోయాక నలుగురు ఫ్రెండ్స్‌ను వెంటబెట్టుకొని కారులో నేరుగా ప్రభు స్నేహ బృందం వున్నచోటుకెళ్ళింది.

'మిస్టర్ ప్రభూ నా వివాహ శుభలేఖ. ముహూర్తకాలాన్ని అందులో వేయలేదు. మంగళసూత్రం తీసుకొచ్చాను. మీరు రెడీ అంటే యిప్పుడే దీన్ని నా మెడలో కట్టేయవచ్చు'

బిత్తరపోయాడు ప్రభు.

'శారదా. ఏమిటీ నాటకం? నా ఉత్తరాలకు సమాధానం ఇవ్వలేదు. ప్రేమించాను పెళ్ళి చేసుకుంటాను అంటే మౌనంగా వున్నావ్. ఈవేళ శుభ

# నలుగురు రాసిన చలన 'చిత్ర' గీతం

తెలుగు చలనచిత్ర చరిత్రలో ఒక గీత రచయిత నిర్మించిన చిత్రంలో ఆయన తప్ప పలువురు గీత రచయితలు ఒక పాటను వ్రాసిన విశేష ఉదంతం ఇది. మనసు కవిగా పేరొందిన ఆచార్య ఆత్రేయ చిత్రరంగంలో . వెలుగుతున్న రోజులలో ఓ సినిమాను తానే నిర్మించాలనే తలపు కలిగింది. అనుకోవడమే తరువాయి తానే రచించిన ఓ రచనను 'వాగ్దానం' అనే పేరున చలనచిత్రంగా నిర్మించారు. ఆ చిత్రంలో హరిదాసుగా కనిపించే మహా నటుడు రేలంగిపై చిత్రీకరణకు పాట కావాల్సి వచ్చింది. ఆ సందర్భంగా సహ రచయిత అయిన శ్రీశ్రీని పాట రాసివ్వమని కోరారు. శ్రీశ్రీ కోరికపై ఆయనతో కలిసి చర్చించి ఓ పాట తయారు చేసుకొన్నారు. అదే జనరంజకమైన 'శ్రీ నగజాతనయం సహృదయం...' అనే హరికథా గీతంగా ఆవిర్భవించింది. ఆ పాటను శ్రీశ్రీ రాసినట్టుగానే రికార్డుపై కనిపిస్తుంది. కానీ శ్రీశ్రీ గారే ఆ పాట వెనుక వున్న రహస్య రచయితల గురించి చెప్పేవారు. ఆ వివరాల ప్రకారం ఆ పాట ప్రారంభంలోని 'శ్రీ నగజాతనయం' అనే చరణం హరిదాసులు పాడుకునే చరిత్రాత్మకమైన శ్లోకం. అందులో 'భూతల నాథుడు రాముడు' అనే కంద పద్యాన్ని బమ్మెర పోతనామాత్యుడు రచించిన భాగవతంలోనిది. "ఫెళ్ళుమనె విల్లు... గుభిల్లుమనె గుండె.." అనే తేటగీతి పద్యం కరుణశ్రీగా పేరొందిన జంధ్యాల పాపయ్య శాస్త్రి రాసినది. మిగిలిన వచనాలు, ఇతర చరణాలను మాత్రం శ్రీశ్రీ వ్రాసారు. ఆత్రేయ వంటి రచయిత నిర్మించిన చిత్రంలో శ్రీశ్రీ, పోతన, కరుణశ్రీ వంటి వారంతా కలిసి రాసిన పాట వుండటం చెప్పకోదగిన విశేషమే మరి.

–రవికుమార్ పి.వి.

లేఖలు నువ్వే అచ్చు వేసుకొని మంగళసూత్రంతో రావడంలో ఆంతర్యమేమిటి? నేనంటే అంత ఎగతాళిగా వుందా? పెళ్ళంటే అంత తేలికా?'

'కాదా? లేకపోతే నువ్వు ఉత్తరాలెందుకు రాసేవ్. నేను సమాధానం ఇవ్వకపోతే నాకిష్టం లేదని వూరుకోకుండా శుభలేఖలు ఎందుకు అచ్చు వేయించావ్? నువ్వుచేస్తే రైటు. నేను చేస్తే తప్పనా? యిప్పుడు చెప్తున్నాను. నిన్ను నేను ప్రేమిస్తున్నాను.పెళ్ళి చేసుకుంటాను'.

'ఆ ఛాన్సు నీకెప్పుడో పోయింది. నేను శుభలేఖలు వేయించింది నిన్ను పెళ్ళి చేసుకోటానిక్కాదు. నీ పొగరు అణచడానికి'.

'అదే అనుకున్నాను. కానీ నువ్వు ఇప్పటికే నాకు సగం మొగుడివి. నేను నీకు సగం భార్యను తెల్సా?'

'పిచ్చి పిచ్చిగా మాట్లాడకు. నేను నిన్ను పెళ్ళి చేసుకోను'

'చేసుకొంటావు. ఎందుకంటే నువ్వు రాసిన ఉత్తరాలు నా దగ్గర వున్నాయి. ఈ శుభలేఖలు నా దగ్గర వున్నాయి. ఇప్పటిదాకా నువ్వు మాట్లాడిన మాటలు టేప్‌రికార్డర్‌లో వున్నాయి'.

దిమ్మెరపోయాడు ప్రభు

'గుడ్‌బై. రేపు వచ్చి మీ నాన్న గారితో మాట్లాడతాను. నిన్ను నాకిచ్చి పెళ్ళి చేయమని అడుగుతాను'

ఆమె కారెక్కి క్షణంలో మాయమయింది.

* * * *

కొడుకు చెప్పిందంతా మౌనంగా విని కొన్ని నిముషాలు ఆలోచించాడు.

'ఇంతకీ ఆ అమ్మాయిని నువ్వు ప్రేమించావా? పెళ్ళి చేసుకుందామనుకున్నావా?'

'ఊఁ'

'ఆ అమ్మాయి వివరాలు అప్పడే సేకరించావా?'

'లేదు. కానీ మా ఫ్రెండ్స్ అంతా ఆమెను పొగిడేవారు. ఆమె ధోరణి చూచి ఆమె ధనవంతురాలని, మన స్థాయికి తగిందని నిర్ణయించుకొన్నాను. నా ఉత్తరాలకి జవాబివ్వకపోతే మనకన్నా హెచ్చు స్టేటస్ మనిషని కూడా అనుకున్నాను'

'ఓకే. మరిప్పుడు ఆమెను చేసుకోటానికి ఎందుకు భయపడ్తున్నావు. అంత గొప్పింటి పిల్ల నా యింటి కోడలవుతుంటే కాదంటానా నేను?'

'కానీ... కానీ...'

యింతలో బజర్ మోగింది. మరుక్షణంలో శారద అక్కడుంది.

'నమస్కారం మామయ్య గారూ. విషయమంతా మీ అబ్బాయి చెప్పే వుంటాడు. నా తరఫున శుభలేఖ ఇవ్వటానికి వచ్చాను. స్వీకరించి నన్నాశీర్వదించండి'

'అమ్మాయ్. నువ్వు మా వాడిని నిజంగా ప్రేమించావా?'

'లేదు. కానీ మీరు వేయించిన ఈ శుభలేఖ చూచాక ప్రేమించాను. ఇప్పటికీ ప్రేమిస్తున్నాను. పెళ్ళయ్యాక పూర్తిగా ప్రేమిస్తాను. ఆయనకే అంకితమైపోతాను'

'అలాగన్నావు ఓకే. కానీ మీ పెద్ద వాళ్ళకు యిదంతా తెలుసా?'

'తెల్సు'

'మరి నాతో మాట్లాడవచ్చుగదా?'

'మాట్లాడమంటే ఈ క్షణంలో వచ్చి మాట్లాడుతారండీ'

'అలాగా సంతోషం అయితే ఫోన్ చెయ్యి'

'ఎందుకండీ? ఆయన యిక్కడే వున్నారు. పిలుస్తానుండండి'

ఆమె పిలుపునందుకొని నారాయణ లోపలికొచ్చాడు.

'ఈయన ఆమె తండ్రి కాదు నాన్నా ఆమె కారు డ్రైవర్'

శారద నవ్వింది

'కానీ మై డియర్ హాఫ్ హజ్బెండ్. నాకసలు కారే లేదు'

'అంటే?' కోటేశ్వరరావు ఉరిమినట్లు అన్నాడు

'మా నాన్న ఎవరి కారుకో డ్రైవర్. అంచేత నన్ను కాలేజీ దగ్గర డ్రాప్ చేసి పోతుండే వాడు.

* * * *

శారద తన కేసును స్వయంగా వాదించుకోటానికి కోర్టు పర్మిషన్ ఇచ్చింది. ఆరోజు ఆమె వాదన. కోర్టు కిక్కిరిసి వుంది.

మైలార్డ్

నేను పేదరికంలో పుట్టాను. దరిద్రం మధ్య పెరిగాను. అయితే ఆ రెంటినీ నేనెన్నడూ అసహ్యించుకోలేదు.

దరిద్రం నా శాపమని, ఐశ్వర్యం ఎవరికో యిచ్చిన వరమని నేనేనాడూ అనుకోలేదు. అయినా ఐశ్వర్యం ఎన్నోసార్లు నన్ను చూచి వెక్కిరించింది. దరిద్రం వికటాట్టహాసం చేసింది. అప్పడే నా కులం నన్ను ఆదుకోలేదు. నా నిజాయితీ నన్ను రక్షించలేదు.

ధనమదానికి మనిషిని బానిసనుగా చూచే స్వభావం వుందని గ్రహించాను.

అసలు ధనమంతా కొంత మంది చేతుల్లోనే ఎందుకుండాలి?

అలా వున్నంతసేపు పేదరికం అల్సర్‌తో బాధపడ్తూనే వుంటుంది.

కనుక ధనం పేదలకు చేరాలి. రాజకీయ సిద్ధాంతాల వల్ల ఈ పని కాదని గత వందేళ్ళ చరిత్ర నిరూపించింది.

ధనికులు పేదలతో వియ్యమందటం ద్వారా మాత్రమే యిది సాధ్యమని నిర్ణయించుకున్నాను.

నా వరకు నేను కుటిలోపాయం ద్వారానైనా సరే ఆ లక్ష్యాన్ని సాధించాలనుకున్నాను.

వేషాన్ని మార్చాను. ధనవంతురాలినన్న భ్రమను కలిగించాను.

నా గంభీర ప్రవర్తనతో నా అసలు చరిత్రను మరుగున పడేయగలిగేను.

యిక డబ్బున్న యువకుడిని ఎన్నుకోవాలి.

చూచి చూచి నాకన్నా కులంలో తక్కువ, ధనంలో ఎక్కువ అయిన ప్రభును ఎన్నుకొన్నాను.

కుక్కను చేసి నా చుట్టూ తిప్పకున్నాను. కావాలని అతడిని సింహంలా మార్చాను.

ఆ సింహాన్ని నా తెలివితేటల్తో బంధించి బోనులో పెట్టాను.

అతను వన్నిప్పడు పెళ్ళి చేసుకోక తప్పదు.

అది న్యాయం, ధర్మం, భారతీయ సర్వస్వం దట్సాల్ మైలార్డ్. ఐ ప్రే జస్టిస్ జస్టిస్ ఎలోన్..

రిహార్సల్ వేసుకొంది శారద. కోర్టుకు బయలు దేరబోతున్నది.

కారులో కోటేశ్వరరావు కొడుకుతో సహా దిగేడు.

'అమ్మాయ్ శారదా. యిప్పటికే మన పరువుల్ని బజార్లోకి ఈడ్చుకున్నాం. కోర్టుల్లో కూడా సిగవ ట్లెందుకు? మనం రాజీకొద్దాం. ఏమంటావు?' కోటేశ్వరరావు అన్నాడు.

'చెప్పండి'

'నీవు ధనవంతురాలివి కావాలి. అదే కదా నీ కోరిక? ఎంత కావాలో చెప్ప ఇస్తాను'

'ఎంతిస్తారు?'

పెద్ద అంకే చెప్పేడు.

'యింతేనా? మీ పరువు అంతస్తుల విలువ యింతేనా?'

'పోనీ నీకెంత కావాలో అడుగు'

'ఆర్థికంగా మీ స్థితికి మా కుటుంబం, మా స్థితికి మీ కుటుంబం వెళ్ళాలి. అంటే మీరు మా నాన్న కారు డ్రైవర్ అవుతారు. మీ ఆస్తి మా నాన్నది అవుతుంది. నా ప్రేమకు, పెళ్ళికి మూల్యం ఇది'

'ప్రేమా?'

"అవును. దరిద్రుల ప్రేమ ధృడమైనది. అందులో వొక్కరికే చోటుంటుంది. అది మీ అబ్బాయికి చ్చాను. అలాగే పెళ్ళి దరిద్రులకు రక్షణ కవచం. శుభలేఖకి, హాఫ్ హజ్‌బెండ్‌కి ఆ శక్తి లేదు. అంచేత ప్రేమను మనసులోనే బీగాలు వేసి బిగించి జీవి తాంతం కన్యగా వుండిపోవాలి కదా?"

'డాడీ. ఇక నేనీ బేరాలని భరించలేను. ధనవం తురాలనుకొని శారదను మొదట్లో ప్రేమించాను. ధనహంకారంతో గుడ్డివాడినై ప్రేమను కత్తుల్తో పొడిచి పూడ్చి పెట్టాలనుకొన్నాను. నాకది సాధ్యం కాదని యిప్పటికి తెలుసుకొన్నాను. కనుక నేనిప్పడు శారదతో పాటు ఆమె దరిద్రాన్ని కూడా ప్రేమి స్తాను. మీరు ఆస్తి యిచ్చినా యివ్వకపోయినా శారద అంగీకరిస్తే యిక మా పెళ్ళి ఆగదు. దట్సాల్.

'అదమ్మా విషయం. యిటు నా ధనం మైనస్ వాడు, అటు వాడు మైనస్ నా ధనం. దేన్ని కోరుకొంటావో కోరుకో'

'యిది చాలా పరీక్ష సార్. నేను ప్రేమను, త్యాగాన్నే గౌరవిస్తాను. ప్రేమిస్తాను'

'మరి ధనవంతురాలివి కావాలన్న నీ కోరిక?'

ఆమె నవ్వింది

'ధనమా? ప్రేమించే భర్తకన్నా పెద్ద ఐశ్వర్యం వుందా? ప్రేమించిన నా ఐశ్వర్యం ముందు కన్న కొడుకుని వదులుకొన్న మీ ఐశ్వర్యమదం ఎంత? మేమిద్దరం కలసి పేదరికాన్ని క్షణంలో జయించ గలం. థాంక్యూ ప్రభూ. వెల్‌కంటూ మై న్యూ పారడైజ్. అర్ధ మొగుడిగా కాదు. పూర్తి మొగుడిగా'

ఆమె అతడి చేయి పట్టుకొని ఆప్యాయంగా లోపలికి తీసుకెళ్ళింది.


దీపావళి శుభాకాంక్షలతో........

శ్రీ దత్తాత్రేయ జ్యోతిష్య విద్యా పీఠము
శ్రీ దత్తాత్రేయ వాస్తు అకాడమి

Opp. సూపర్ మార్కెట్, సుమన్ బిల్డింగ్స్, ప్రకాశం రోడ్, గవర్నర్ పేట, విజయవాడ.
సంప్రదించు వేళలు :
శుక్ర, శని, ఆది వారములు మాత్రమే

4వ లైను చివర, అరండల్‌పేట, గుంటూరు-2. ఫోన్ : 351333
సంప్రదించు వేళలు :
సోమ, మంగళ, బుధ, గురు వారములు మాత్రమే.

సమయం : ఉదయం గం. 9 నుండి మ. గం. 1 వరకు సా. గం.3 నుండి గం. 8 వరకు

జ్యోతిష్యము, గృహవాస్తు, నవరత్నములు, రుద్రాక్షలు, గృహ, వ్యాపారాభివృద్ధి యంత్రములు
మొదలగు విషయములకై సంప్రదించండి

కనకాభిషేక సన్మానిత, శల్య వాస్తు విశారద
దైవజ్ఞ డాక్టర్. యం. యోగానంద శర్మ
B.P., MICA, DCA, DASC.,
విజయవాడ, గుంటూరు.

JAYALAXMI, GNT. PH : 230233